# 10 వ తరగతి

# Mathematics(గణితం)

## తెలుగు మీడియం

## స్టడీ మెటీరియల్



ఈ మెటీరియల్ పూర్తిగా digital రూపంలో ఉపయోగించుకోవచ్చు. ప్రతి concept ఎదురుగా blue colourలో లింక్ ఉన్నది. దానిపై click చేసిన సమస్యల సాధన కు video వచ్చును. లేదా

Printed study material అయితే QR code ను Google lens App scan చేసిన youtube link వచ్చును. దానిని click చేసిన video open అగును. కావున విద్యార్థులు ఉపయోగించుకోగలరు.

అలాగే నా యొక్క Youtube channel SUBSCRIBE చేసుకొని ప్రక్కన ఉన్న bell press చేయగలరు. Material pdf files లేదా images ను నా యొక్క Website లేదా blog లో ఉంచబడును.

| 10 వ తరగతి గణితం ssc syllabus and exam pattern telugu and english medium తెలుగు మీడియం Telangana (old) | TS SSC Maths(గణితం ) Exam New pattern నూతన పరీక్ష విధానం 10 వ తరగతి గణితం (2020 – 21) |
|---|---|
| https://youtu.be/SlhvVmeKZ38 | https://youtu.be/4_5kaHBGJfl |

| | |
|---|---|
| *My website* | https://www.satveeracademy.com |
| *Follow my blog* | *http://www.rajumaths.blogspot.com* |
| *My youtube channel* | https://www.youtube.com/c/ Naiki Raju e larning Academy/ |
| *My telegram link (SSC)* | https://t.me/satveeracademy_SSC |
| *MY Telegram Link ( IIT foundation)* | https://t.me/satveeracademy_IIT_Maths |
| *My Telegram Link (Class 9)* | https://t.me/Satveeracademy_Class9 |
| *Follow my face book page* | https://www.facebook.com/naiki.raju.academy/ |

**మోక్షిత పబ్లికేషన్స్**


*Written by*

*N. RAJU M.Sc. B.Ed*

*S.A. MATHEMATICS*

*Dist : Mahabub Nagar*

*Telangana*

***Mobile no 9493206950***




| | *syllabus* | *Page no* |
|---|---|---|
| 1 | వాస్తవ సంఖ్యలు | 1 – 16 |
| 2 | సమితులు | 17 – 26 |
| 3 | బహుపదులు | 2733 |
| 4 | రెండు చరరాశులలో రేఖీయసమీకరణాల జత | 34 – 36 |
| 5 | వర్గ సమీకరణాలు | 37 – 39 |
| 6 | శ్రేఢులు | 40 – 46 |
| 7 | నిరూపక జ్యామితి | 47 – 54 |
| 8 | సరూప త్రిభుజాలు | 55 – 57 |
| 9 | వృత్తానికి స్పర్శ రేఖలు మరియు ఛేదనరేఖలు | 58 – 59 |
| 10 | క్షేత్రమితి | 60 – 63 |
| 11 | త్రికోణమితి | 64 – 71 |
| 12 | త్రికోణమితి అనువర్తనాలు | 72 – 76 |
| 13 | సంభావ్యత | 77 – 83 |
| 14 | సాంఖ్యక శాస్త్రం | 84 – 102 |



## *IIT – 2025*

*IIT Foundation Basic Concepts – 2023*



**English medium**
**తెలుగు మీడియం**

## *Mathematics ( గణితం )*

## *Class: 6 – 10*

***Follow below my website, youtube channel, my blog***

*My Website: Satveeracademy.com*

*My youtube Channel : Naiki Raju e learning Academy*

*My Blog : Rajumaths.blogspot.com*

నూతన జాతీయ విద్య విధానంలో మాతృ భాషకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు.
ఇంతవరకు హైయర్ ఏడ్యుకేషన్ ఆంగ్ల భాషలో మాత్రమే బోధన జరిగేది. కాని ఇప్పుడు మాతృభాషలో కూడా బోధన జరుగుతుంది.
అలాగే *IIT – 2021* నుండి *IIT – Entrance Exam* కూడా తెలుగులో కూడా నిర్వహిస్తున్నారు. కావున ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కొరకు తెలుగు మరియు ఆంగ్లం లో ( *Bilingual* ) *IIT foundation mathematics* తరగతి **6** నుండి **10** వ తరగతి విద్యార్థుల కొరకు *videos Mathematics concepts topic wise* నా *youtube channel* నందు మరియు , *work sheets* , *Material pdf files* లేదా *images* ను నా యొక్క *Website* లేదా *blog* లో ఉంచబడును.
రాబోయే **3** సంవత్సరాల కాలంలో ( **2023** సం వరకు )సుమారు **200** *concepts* , **500** *videos*, **4, 000** సమస్యలు, **100** *Online Exams* & **10** *magazines* రూపొందించి విద్యార్థులకు నేర్పడం ద్వారా వారికి గణితం పట్ల అభిరుచి ఏర్పర్చాలనే లక్ష్యంతో ప్రయత్నం మొదలు పెట్టడం జరిగింది.
దీని కొరకు నేను తయారు చేసిన *study material* లేదా సేకరించిన *study material* అందరికి అందుబాటులో ఉంచుటకు *satveeracademy.com* అనే *website* కూడా నిర్వహిస్తున్నాను.
ఇక్కడ నుండి మెటీరియల్ ఉచితంగా *download* చేసుకోండి. మరియు మీ విద్యార్థులకు , స్నేహితులకు *share* చేయండి.

| click below link join my group | |
|---|---|
| *MY Telegram Link ( IIT foundation)* | https://t.me/satveeracademy_IIT_Maths |

# గణితం ప్రాముఖ్యత

- గణితం అనేది ఒక సబ్జెక్ట్ గా మాత్రం చూడకండి . ఇది మన నిజ జీవితంలో చాలా విషయాలలో అవసరం అవుతుంది .
- గణితం వ్యక్తి యొక్క జీవితాన్ని క్రమబద్ధంగా చేస్తుంది .
- గణితశాస్త్రం ద్వారా పెంపొందించే కొన్ని లక్షణాలు తార్కిక శక్తి , సృజనాత్మకత , సమస్య పరిష్కార సామర్థ్యం ,
- విమర్శనాత్మక ఆలోచన .
- ఏ వృత్తిని నిర్వహించాలన్నా లేదా ఏ పనిని చేయాలన్నా గణితశాస్త్ర పరిజ్ఞానం ఎంతో అవసరమౌతుంది.గణితశాస్త్ర పరిజ్ఞానం లేనిదే ఏ వృత్తి కాని ఏ విభాగం కానీ సంపూర్ణం కాలేవు.
- దీని గురించి తెలుసుకోవడానికి కొంత సమయం పాటు ఈ ప్రపంచంలో గణితం లేదని ఊహించుకొని చూద్దాం !
- గడియారం లేదా కాలెండర్ లేని మీ జీవితాన్ని ఊహించుకోండి. ఈ రెండూ గణితానికి ప్రాథమికమైన, ముఖ్యమైన సంఖ్యల పై ఆధారపడ్డాయి. రోజులో ఎంత సమయమైందని నీవు ఎలా తెలుసుకొంటావు? కాలెండర్ సహాయం లేకుండా నీ పుట్టిన రోజుని నీవు జరుపుగోగలవా ?
- నీవు కొన్ని వస్తువులను కొనడానికి ఒక దుకాణానికి వెళ్ళావు , ఇప్పుడు గణితం లేదనేది గుర్తుంచుకో, కావున డబ్బంటే ఏమిటో తెలియదు , కొలత అంటే ఏమిటో తెలియదు. అపుడేమి చేస్తావు ?
- నాడిని పరీక్షించే వైద్యుడైనా , భూమి పై ఎన్ని రకాలు, జీవజాతులున్నాయని అంచనా వేసే జంతుశాస్త్రవేత్త కైనా లెక్కించడం అంటే ఏమిటో తెలియాలి .
- గణితశాస్త్ర పరిజ్ఞానం లేకుండా ఇంజనీర్ ( యంత్ర నిర్మాత) కూడా వంతెనలని నిర్మించలేడు.
- ఎంత పరిమాణంలో వివిధ రకాల రసాయనాలను కలపాలో తెలుసుకోలేకపోతే ఒక రసాయనవేత్త కూడా ఒక మందుని తయారు చేయలేడు.
- ఈ గణితం లేకుండా ఈ ప్రపంచంలో వ్యాపారం లేదా మార్కెట్ లేవు ఎందుకంటే ఇవన్నీ డబ్బు పై ఆధారపడినవి.
- అలాగే ఏ దేశ అభివృద్ధి అయినా ఎక్కువగా ఆ దేశ ఆర్థిక ప్రగతి పై మాత్రమే ఆధారపడ్డాయి, కావున ఇది కూడా ఒక సమస్య అవుతుంది.
- గణితం లేకుండా సాంకేతిక పరిజ్ఞానంలో పురోగతి ఉండదు , ఎందుకంటే ఈ సాంకేతిక పరిజ్ఞానం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో గణితంపై ఆధారపడి ఉంది. మనం ఈ సాంకేతిక పరిజ్ఞానంపై ఎంతగానో ఆధారపడ్డాం అంటే ,దీని ఆధారంగా నిర్మించిన కంప్యూటర్, సెల్ ఫోన్ లేదా టెలివిసన్, లేని జీవితాన్ని ఊహించలేము.
- అలాగే విద్యుత్ లేకుండా మన జీవనాన్ని కొనసాగించలేము. విద్యుత్ కేంద్రాలలో జనింపచేసే విద్యుత్ కూడా గణితంతో సంబంధించినదే.
- గణితమంటే ఎంతో భయమున్నా నిత్యజీవితంలోని దీని విస్తృత ఉపయోగం వలన దీనిని ఉపయోగించవలసినదే. నిజానికి గణితమే లేకుంటే మన జీవితాలు చాలా సంక్లిష్టంగా ఉండేవేమో !
- గణితశాస్త్ర ప్రాముఖ్యత తెలిసి కూడా చాలా మంది దీనిని గురించి తెలుసుకొనేందుకు , అవగాహన చేసుకునేందుకు అయిష్టత చూపిస్తారు. గణితంలో ప్రాథమిక భావనలపై పట్టు ఉంటే గణితమన్నది అసలు కష్టమే కాదు.
- నిజానికి గణితం అందరూ ఊహిస్తున్నట్లు సంక్లిష్టమైనది కాదు , వారి దృక్పథమే ఈ విధంగా చేస్తున్నది.
- మీకు ప్రాథమిక పాఠశాలలో కూడికలను, తీసివేతలను, గుణకారాలను, భాగాహారాలను బోధించారు. అప్పటి నుండి నీవు ఇతర భావనలను అభ్యసించ డానికి వీటిని ఉపయోగిస్తున్నావు.
- ఈ ప్రాథమిక భావనలను ఉపయోగించకుండా సరళ వడ్డీ , శాతాలు వైశాల్యం, పరిమాణం, బీజగణితం మరియు త్రికోణమితి లేదా ఇంకేవైనా సమస్యలను పరిష్కరించ గలవా ?
- గణితం లోని మిగిలిన ఇతర భావనలన్నీ ఈ ప్రాథమిక భావనలపై ఆధారంగా ఏర్పడినవే . ఈ ప్రాథమిక భావనలను సరిగా అవగాహన చేసుకోలేకపోతే మనం కొత్తగా బోధించే భావనలకు ఈ భావనలను అనువర్తించడంలో విఫలమౌతాము.
- గణితం పట్ల భయంతో గణితం అంటేనే తీసి ప్రక్కకు పెట్టి 10 వ తరగతి ఉత్తీర్ణత అయిన తరువాత గణితం లేని గ్రూపు తీసుకుంటున్నారు.
- గణితం తో కూడిన గ్రూప్స్ చాలా వరకు మరియు అత్యధిక ఉద్యోగాలు ప్రభుత్వం మరియు ప్రవేట్ రంగాలలో వాటికి నిర్వహించే పరీక్షలలో గణితం సంబంధిత ప్రశ్నలు ఎక్కువ భాగం ఉండును.
- అలాగే కొన్ని కోర్సులలో గణితం సబ్జెక్టు అవసరం లేనప్పటికి ఆ కోర్సు ప్రవేశ పరీక్షలో మాత్రం గణితం అవసరం అగును.
- మీరు గణితం రాక వేరే గ్రూపు తీసుకోవడం కాకుండా వేరే గ్రూపు పట్ల ఇష్టం తో తీసుకోవాలి
- మీరు నేర్చుకోగలిగితే మీ తరువాత తరం కు మీరు నేర్పగలరు .
- మీకు గణితం నేర్పుటకు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు ( 3R's మరియు **ABC** ) నిర్వహిస్తుంది .
- అలాగే మీకు భోధించే ఉపాధ్యాయులు ప్రయత్నిస్తున్నారు . కాని మీ ప్రయత్నం లేకుండా మీరు నేర్చుకోలేరు .
- కాబట్టి మీరు గణితం పట్ల ముందుగా భయం వీడి ఇష్టం పెంచుకుంటే నేటి కాలంలో మీరు సొంతంగా నేర్చుకునే అవకాశం చాలా ఉంది .
    - గణితం నేర్చుకోవడం ఎటువంటి కష్టం కాదు అని అనుకుంటూ విద్యార్థులు అందరూ కూడా ఇష్ఠంతో గణితం నేర్చుకోని అందరూ ఉత్తీర్ణత సాధించుటకు నా వంతుగా ఇది ఒక చిన్న ప్రయత్నం.

<u>ధన్యవాదములు</u>

*N. RAJU* **M.Sc. B.Ed**
*S. A. MATHEMATICS*

గణితంలో చతుర్విధ పరిక్రియలు ముఖ్యమైనవి . వీటికి సంబంధించి work book pdf రూపంలో blog మరియు website నందు ఉంచడం జరిగింది. గణితం సులభంగా, వేగంగా చేయుటకు వేదగణితం (**Vedic maths**) కు సంబంధించిన సూత్రాలు, అభ్యాసం కొరకు సమస్యలు , వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన సమస్యలు సాధనలు , బీజగణితం సూత్రాల జ్యామితీయ నిరూపణలు , **Maths TLM** తయారీ సంబంధించిన Videos , గణితంలో చాప్టర్ వారిగా నిర్వచనాలు మరియు **video** ను QR Code గా మార్చి పుస్తకం రూపంలో తేవడం జరుగుతుంది.

6 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు వివిధ రకాల *Exams* లో వేగంగా *simplification* చేయుటకు *NMMS*, *NTSE*, *Maths Olympiads* కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు

*TET* , *DSC* ( *mathematics* ), *TRT* ప్రిపేర్ అయ్యే వారికి మరియు *Police Constable* , *SI*, *Navy*, *RRB*, *Bank Exams* ప్రిపేర్ అయ్యే వారికి కూడా ఈ మెటిరీయల్ ఉపయోగపడే విధంగా రూపోదించండం జరుగుతుంది.

| ***click beside link join my group*** | **https://t.me/satveeracademy_competative_exams** |
|---|---|

# 1. వాస్తవ సంఖ్యలు

## వాస్తవ సంఖ్యల పరిచయం

కవల ప్రధాన సంఖ్యలు

పరస్పర ప్రధాన సంఖ్యలు

యూక్లిడ్ రేఖాగణిత పితామహుడు .

అలెగ్జాండ్రియాకు చెందిన యూక్లిడ్ ఎలిమెంట్స్ పేరుతో 13 పుస్తకాలను రాసాడు

యూక్లిడ్ పుస్తకాల సంకలనంలోని 7 వ పుస్తకంలో మొదటి సారిగా యూక్లిడ్ భాగాహార న్యాయం నమోదు చేశాడు

**యూక్లిడ్ భాగాహార న్యాయం:-**

$a = bq + r, 0 \leq r < b$ అయ్యే విధంగా $a$ మరియు $b$ ల జతకు అనుగుణంగా $q$ మరియు $r$లు ఏకైక పూర్ణ సంఖ్యలు వ్యవస్థితం అవుతాయి

యూక్లిడ్ భాగాహార న్యాయం ఉపయోగించి రెండు ధన పూర్ణ సంఖ్యల గ. సా. భా కనుగొనవచ్చును

**గరిష్ఠ సామాన్య భాజకం : గ. సా. భా , గ. సా.కా :-** రెండు కానీ అంతకంటే ఎక్కువ గాని సంఖ్యల సామాన్య కారణాంకాలలో మిక్కిలి పెద్ద దానిని గరిష్ఠ సామాన్య భాజకం లేదా గరిష్ఠ సామాన్య కారణాంకం అంటారు.

ఉదా  4 మరియు 10 న గ. సా భా కనుక్కోండి

4 యొక్క కారణాంకాలు 1, 2, 4;  10 యొక్క కారణాంకాలు 1, 2, 5, 10

4 మరియు 10 ల యొక్క సామాన్య కారణాంకాలు 1, 2

4 మరియు 10 ల యొక్క సామాన్య కారణాంకాలలో పెద్దది 2

4 మరియు 10 న గ. సా భా =2

యూక్లిడ్ భాగాహార న్యాయం ద్వారా 60 మరియు 100 ల గ. సా భా కనుక్కోం

https://youtu.be/bAszRUZCfJA

సాధన :- 100 > 60

$a = 100, b = 60$

యూక్లిడ్ భాగాహార న్యాయం వర్తింపజేయగా

$a = bq + r, \quad 0 \leq r < b$

$100 = 60 \times 1 + 40 \quad r \neq 0$

$60 = 40 \times 1 + 20 \quad r \neq 0$

$40 = 20 \times 2 + 0 \quad r = 0$

శేషం 0 వచ్చినది

∴ కావున 100 మరియు 60 ల గ సా భా 20

| | | | |
|---|---|---|---|
| 60 | 100 −60 = 40 | 1 | |
| 40 | 60 −40 = 20 | 1 | |
| 20 | 40 −40 = 0 | 2 | |

**1.** యూక్లిడ్ భాగాహార న్యాయం ద్వారా 50 మరియు 70 ల గ. సా భా కనుక్కోండి

సాధన :- 70 > 50

యూక్లిడ్ భాగాహార న్యాయం వర్తింపజేయగా

$a = bq + r, \quad 0 \leq r < b$

$70 = 50 \times 1 + 20 \quad r \neq 0$

$50 = 20 \times 2 + 10 \quad r \neq 0$

$20 = 10 \times 2 + 0 \quad r = 0$

శేషం 0 వచ్చినది

∴ కావున 50 మరియు 70 ల గ సా భా 10

| | | | |
|---|---|---|---|
| 50 | 70 −50 = 20 | 1 | |
| 20 | 50 −40 = 10 | 2 | |
| 10 | 20 −20 = 0 | 2 | |



scan QR code with Google lens app / click blue color link open video / subscribe my channel

**2.** యూక్లిడ్ భాగాహార న్యాయం ద్వారా 550 మరియు 300 ల గ. సా భా కనుక్కోండి

సాధన :- 550 > 300 కావున

550 ను 300 చే భాగించగా వచ్చు శేషం 250

యూక్లిడ్ భాగాహార న్యాయం వర్తింపజేయగా

$a = bq + r, \quad 0 \leq r < b$

$550 = 300 \times 1 + 250 \quad r \neq 0$

$300 = 250 \times 1 + 50 \quad r \neq 0$

$250 = 50 \times 5 + 0 \quad r = 0$

శేషం 0 వచ్చినది

∴ కావున 550 మరియు 300 ల గ సా భా 50

| | | | |
|---|---|---|---|
| 550 | 550 −300 = 250 | 1 | |
| 250 | 300 −250 = 50 | 1 | |
| 50 | 250 −250 = 0 | 5 | |

యూక్లిడ్ భాగాహార న్యాయం ద్వారా **1860** మరియు **2020** గ.సా.భా. కనుగొనుము

యూక్లిడ్ భాగహార న్యాయం ద్వారా **196** మరియు **38220** గ.సా.భా. కనుగొనుము

**1. 2** మరియు **0. 12** ల గ. సా . భా మీరు కనుగొనగలరా ? మీ జవాబును సమర్థించండి

యూక్లిడ్ భాగహార న్యాయం ఉపయోగించి ధన పూర్ణ సంఖ్యలకు మాత్రమే గ. సా. భా కనుగొనగలము

కావున **0. 12** మరియు **1. 2** ల గ. సా . భా ను యూక్లిడ్ భాగహార న్యాయం ఉపయోగించి కనుగొనలేము .

భిన్నాలకు మరియు దశాంశాలకు కూడా క. సా. గు మరియు గ. సా. భా కనుగొనగల

మొదట దశాంశాలను భిన్నాల రూపంలోకి మార్చుకోవాలేను

$$1.2 = \frac{12}{10} \qquad 0.12 = \frac{12}{100}$$

$$\text{భిన్నాల గ.సా.భా} = \frac{\text{లవల గ.సా.భా}}{\text{హారాల క.సా.గు}}$$

$$1.2 \text{ మరియు } 0.12 \text{ గ.సా.భా} = \frac{12 \text{ మరియు } 12 \text{ ల గ.సా.భా}}{10 \text{ మరియు } 100 \text{ ల క.సా.గు}}$$

$$= \frac{12}{100} = 0.12$$

ఉదా 1: − $q$ ఏదైనా ఒక ధనపూర్ణ సంఖ్య అయినప్పుడు ప్రతి ధన సరి పూర్ణసంఖ్య $2q$రూపంలో మరియు ప్రతి ధన బేసి పూర్ణసంఖ్య $2q + 1$రూపంలో ఉంటుందని చూపుము.

https://youtu.be/MZO7PoLf3MM

**Sol:** − $a$ ఏదైనా ఒక ధనపూర్ణ సంఖ్య $b = 2$ అనుకొనిన

యూక్లిడ్ భాగాహార శేష విధిని అనుసరించి $a = 2q + r$, $q$ ఏదైనా ఒక పూర్ణసంఖ్య $0 \leq r < 2$

∴ శేషం $= r = 0, 1$

$r = 0$ అయిన $a = 2q$

$r = 1$ అయిన $a = 2q + 1$

$a$అనేది $2q$ రూపంలో ఉంటే అది సరిపూర్ణ సంఖ్య అవుతుంది

ఏదైనా ధనపూర్ణ సంఖ్య సరి లేదా బేసి సంఖ్య అవుతుంది .

$a$ అనేది సరిపూర్ణ సంఖ్య కాని యెడల

అది బేసి పూర్ణ సంఖ్య అయ్యే అవకాశం ఉంటుంది.

మరియు అది $2q + 1$ రూపంలో ఉంటుంది.

1, 2, 3 problem



satveeracademy.com

**$q$ ఏదైనా ధన పూర్ణ సంఖ్య అయినప్పుడు ప్రతి ధన బేసి పూర్ణ సంఖ్య $4q+1$ లేదా $4q+3$ రూపం లో ఉంటుందని చూపండి**

https://youtu.be/MZO7PoLf3MM

$sol:-$ $a$ ఏదైనా ధన పూర్ణ సంఖ్య $b=4$ అనుకోనిన యూక్లిడ్ భాగాహార న్యాయం ప్రకారం

$a=4q+r$ $q$ ఒక ధన పూర్ణ సంఖ్య $0 \le r < 4$

$\therefore$ శేషం $= r = 0, 1, 2, 3$

$r=0$ అయిన $a=4q=2(2q)$ ఇది 2 చే భాగించబడును, కావున $4q$ సరి సంఖ్య

$r=1$ అయిన $a=4q+1$ ఇది 2 చే భాగించబడదు, కావున $4q+1$ బేసి సంఖ్య

$r=2$ అయిన $a=4q+2=2(2q+1)$ ఇది 2 చే భాగించబడును, కావున $4q+2$ సరి సంఖ్య

$r=3$ అయిన $a=4q+3$ ఇది 2 చే భాగించబడదు కావున $4q+3$ బేసి సంఖ్య

$r$ప్రతి ధన బేసి పూర్ణ సంఖ్య $4q+1$ లేదా $4q+3$ రూపంలో ఉండును

**$q$ ఏదైనా ధన పూర్ణ సంఖ్య అయినప్పుడు ప్రతి ధన బేసి పూర్ణ సంఖ్య $6q+1$ లేదా $6q+3$ లేదా $6q+5$ రూపం లో ఉంటుందని చూపండి**

$sol:-$ $a$ ఏదైనా ధన పూర్ణ సంఖ్య $b=6$ అనుకోనిన యూక్లిడ్ భాగాహార న్యాయం ప్రకారం

$a=6q+r$ $q$ ఒక ధన పూర్ణ సంఖ్య $0 \le r < 6$

$\therefore$ శేషం $= r = 0, 1, 2, 3, 4, 5$

$r=0$ అయిన $a=6q=3(2q)$ ఇది 2 చే భాగించబడును, కావున $6q$ సరి సంఖ్య

$r=1$ అయిన $a=6q+1$ ఇది 2 చే భాగించబడదు, కావున $6q+1$ బేసి సంఖ్య

$r=2$ అయిన $a=6q+2=2(3q+1)$ ఇది 2 చే భాగించబడును, కావున $6q+2$ సరి సంఖ్య

$r=3$ అయిన $a=6q+3$ ఇది 2 చే భాగించబడదు కావున $6q+3$ బేసి సంఖ్య

$r=4$ అయిన $a=6q+4=2(3q+2)$ ఇది 2 చే భాగించబడును, కావున $6q+4$ సరి సంఖ్య

$r=5$ అయిన $a=6q+5$ ఇది 2 చే భాగించబడదు, కావున $6q+5$ బేసి సంఖ్య

ప్రతి ధన బేసి పూర్ణ సంఖ్య $6q+1$ లేదా $6q+3$ లేదా $6q+5$ రూపంలో ఉండును

**4) ఏదైనా ధన పూర్ణ సంఖ్య యొక్క వర్గం $3p$ లేదా $3p+1$ రూపం లో ఉంటుందని చూపండి**

https://youtu.be/yR1AlM9T0js

$a$ ఏదైనా ధన పూర్ణ సంఖ్య $b=3$ అనుకోనిన

యూక్లిడ్ భాగాహార న్యాయం ప్రకారం $a=3q+r$ $0 \le r < 3$

$\therefore r = 0, 1, 2$

ధన పూర్ణ సంఖ్య వర్గం 3p లేదా 3p+1

| $r=0$ | $r=1$ | $r=2$ |
|---|---|---|
| $a=3q$ | $a=3q+1$ | $a=3q+2$ |
| ఇరువైపులావర్గం చేయగా | ఇరువైపులావర్గం చేయగా | ఇరువైపులావర్గం చేయగా |
| $a^2=(3q)^2$ | $a^2=(3q+1)^2$ | $a^2=(3q+2)^2$ |
| $a^2=9q^2$ | $a^2=9q^2+6q+1$ | $a^2=9q^2+12q+4$ |
| $a^2=3(3q^2)$ | $a^2=3(3q^2+2q)+1$ | $a^2=3(3q^2+4q+1)+1$ |
| $a^2=3p$ ($\because p$ ఒక పూర్ణ సంఖ్య) | $a^2=3p+1$ ($\because p$ ఒక పూర్ణ సంఖ్య)) | $a^2=3p+1$ ($\because p$ ఒక పూర్ణ సంఖ్య) |

$\therefore$ ఏదైనా ధన పూర్ణ సంఖ్య యొక్క వర్గం $3p$ లేదా $3p+1$రూపం లో ఉండును.

*problems 4, 5 videos QR code*
*scan with QR scanner and open in youtube*





**ఏదైనా ధన పూర్ణ సంఖ్య యొక్క ఘనం $9m$ లేదా $9m+1$ లేదా $9m+8$ రూపం లో ఉంటుందని చూపండి**

$sol:-$ $a$ ఏదైనా ధన పూర్ణ సంఖ్య $b=3$ అనుకోనిన

యూక్లిడ్ భాగాహార న్యాయం ప్రకారం $a=3q+r$ $0 \le r < 3$

$\therefore r = 0, 1, 2$

పూర్ణ సంఖ్య యొక్క ఘనం 9m లేదా 9m+1 9m

| $r=0$ | $r=1$ | $r=2$ |
|---|---|---|
| $a=3q$ | $a=3q+1$ | $a=3q+2$ |
| ఇరువైపుల ఘనం చేయగా | ఇరువైపుల ఘనం చేయగా | ఇరువైపుల ఘనం చేయగా |
| $a^3=(3q)^3$ | $a^3=(3q+1)^3$ | $a^3=(3q+2)^3$ |
| $a^3=27q^3$ | $a^3=27q^3+27q^2+9q+1$ | $a^3=9q^3+54q^2+18q+8$ |
| $a^3=9(3q^3)$ | $a^3=9(3q^3+3q+q)+1$ | $a^2=9(q^3+6q^2+2q)+8$ |
| $a^3=9m$($\because m$ ఒక పూర్ణ సంఖ్య) | $a^2=9m+1$ ($\because m$ ఒక పూర్ణ సంఖ్య) | $a^2=9m+8$ ($\because m$ ఒక పూర్ణ సంఖ్య) |

$\therefore$ ఏదైనా ధన పూర్ణ సంఖ్య యొక్క ఘనం $9m$ లేదా $9m+1$ లేదా $9m+8$ రూపం లోఉండును

**$x$ మరియు $y$ లు రెండు బేసి ధన పూర్ణ సంఖ్యలు అయిన $x^2+y^2$అనేది 4చే భాగించాబడదని చూపండి**

సాధన :- $x$ మరియు $y$ లు రెండు బేసి ధన పూర్ణ సంఖ్యలు అయిన

$x=2m+1$, $m$ ఒక ధన పూర్ణ సంఖ్య

$y=2n+1$, $n$ ఒక ధన పూర్ణ సంఖ్య

$x^2+y^2=(2m+1)^2+(2n+1)^2$

$=4m^2+4m+1+4n^2+4n+1$

$=4m^2+4n^2+4m+4n+2$

$x^2+y^2=4(m^2+n^2+m+n)+2$

$x^2+y^2=4q+2$ ($\because q$ ఏదైనా పూర్ణ సంఖ్య)

కావున $x^2+y^2$ కు 4 అనేది కారణాంకం కాదు

కావున 4 చే భాగించబడదు

**$n$ ఏదైనా బేసి పూర్ణ సంఖ్య అయిన $n^2-1$ అనేది 8 చే భాగించబడునని చూపండి**

సాధన :- $n$ ఏదైనా బేసి పూర్ణ సంఖ్య అనుకోనిన

$n=2q+1$

ఇరువైపుల వర్గం చేయగా

$n^2=(2q+1)^2$

$n^2=4q^2+4q+1$

$n^2=4q(q+1)+1$

$n^2-1=4q(q+1)$

$q$ మరియు $q+1$ లు రెండు వరుస ధన పూర్ణ సంఖ్యలు

వాటి లబ్ధం 0 లేదా సరి సంఖ్య అగును

$q(q+1)$ అనేది 0 లేదా సరి సంఖ్య అవుతుంది

సరి సంఖ్య రూపం $=2m, m \in W$

$n^2-1=4(2m)=8m$

$n^2-1$ అనేది 8 చే భాగించబడును.

*Only understanting*
*not for Exams*

ఉదా : $1 \times 2 = 2$

$2 \times 3 = 6$

$4 \times 5 = 20$

రెండు వరుస ధన పూర్ణ సంఖ్యల లబ్ధం సరి సంఖ్య అయినది

ఒకవేళ ఒకటి పూర్ణాంకం సున్నా

ఉన్న లబ్ధం సున్నా కూడా అగును



satveeracademy.com

| $m$ ఒక ధన పూర్ణ సంఖ్య అయిన రెండు బేసి పూర్ణ సంఖ్యల మొత్తం $2m$ రూపంలో ఉంటుందని చూపండి | ఏదైనా బేసి పూర్ణ సంఖ్య యొక్క వర్గం $4q+1$ అని చూపండి |
|---|---|
| $x$ మరియు $y$ లు రెండు బేసి పూర్ణ సంఖ్యలు అనుకుందాం<br>బేసి పూర్ణ సంఖ్య రూపం $x = 2p+1$, $p$ ఒక ధన పూర్ణ సంఖ్య<br>$y = 2q+1$, $q$ ఒక ధన పూర్ణ సంఖ్య<br>$x + y = 2p + 1 + 2q + 1$<br>$= 2p + 2q + 2$<br>$= 2(p + q + 1)$<br>$(p+q+1)$ కూడా ఒక ఒక ధన పూర్ణ సంఖ్య కావున<br>$x + y = 2m$, $m$ ఒక ధన పూర్ణ సంఖ్య<br>∴ రెండు బేసి పూర్ణ సంఖ్యల మొత్తం $2m$ రూపంలో ఉండును | బేసి పూర్ణ సంఖ్య రూపం $= 2m+1$, $m \in W$<br>$(2m+1)^2 = 4m^2 + 4m + 1$<br>$= 4(m^2+m) + 1$<br>$m^2 + m$ కూడా ఒక పూర్ణ సంఖ్య కావున<br>$m^2 + m = q$ అనుకుందాం<br>$q$ ఒక పూర్ణ సంఖ్య<br>$(2m+1)^2 = 4q+1$ |

## అంకగణిత ప్రాథమిక సిద్ధాంతము

ప్రతి సంయుక్త సంఖ్యను ప్రధాన కారణాంకముల లబ్ధంగా రాయవచ్చును మరియు ప్రధాన కారణాంకముల క్రమం ఏదైనప్పటికి ఈ కారణాంకాల లబ్ధం ఏకైకం

https://youtu.be/s9BH27T2enw

https://youtu.be/UPiWHVXHIKA

| | |
|---|---|
| 24 ను ప్రధాన కారణాంకాల లబ్ధంగా రాయడం<br><br>$24 = 2 \times 2 \times 2 \times 3$ | 2 \| 24<br>2 \| 12<br>2 \| 6<br>3 |
| 21252 ను ప్రధాన కారణాంకాల లబ్ధంగా రాయడం<br><br>$21252 = 2 \times 2 \times 3 \times 7 \times 11 \times 23$ | 2 \| 21252<br>2 \| 10626<br>3 \| 5313<br>7 \| 1771<br>11 \| 253<br>23 |
| 27300 ను ప్రధాన కారణాంకాల లబ్ధంగా రాయడం<br><br>$27300 = 2 \times 2 \times 3 \times 5 \times 5 \times 7 \times 13$ | 2 \| 27300<br>2 \| 13650<br>5 \| 6825<br>5 \| 1365<br>3 \| 273<br>7 \| 91<br>13 |





## ప్రధాన కారణాంక పద్ధతిన క. సా. గు మరియు గ. సా భా

*ex4:* – 12 మరియు 18 లకు ప్రధాన కారణాంక పద్ధతిన క. సా. గు మరియు గ. సా భాకనుగొనండి

https://youtu.be/lNAET4sr0ZA

$12 = 2 \times 2 \times 3 = 2^2 \times 3^1$

$18 = 2 \times 3 \times 3 = 2^1 \times 3^2$

**12, 18 ల క. సా. గు $= 2^2 \times 3^2 = 4 \times 9 = 36$**

**12, 18 ల గ. సా. భా $= 2^1 \times 3^1 = 6$**

***ii)*** **50, 60** లకు ప్రధాన కారణాంక పద్ధతిన క. సా. గు మరియు గ. సా భాకనుగొనండి

$50 = 2 \times 5 \times 5 = 2^1 \times 5^2$

$60 = 2 \times 2 \times 3 \times 5 = 2^2 \times 3^1 \times 5^1$

**50, 60 ల క. సా. గు $= 2^2 \times 3^1 \times 5^2$**

$= 4 \times 3 \times 25 = 300$

50, 60 **ల గ. సా. భా** $= 2^1 \times 5^1 = 10$

ప్రధాన కారణాంక పద్ధతిన క.సా.గు గ.సా.భా

***i)*** **120, 90** లకు ప్రధాన కారణాంక పద్ధతిన క. సా. గు మరియు గ. సా భాకనుగొనండి

$120 = 2 \times 2 \times 2 \times 3 \times 5 = 2^3 \times 3^1 \times 5^1$

$90 = 2 \times 3 \times 3 \times 5 = 2^1 \times 3^2 \times 5^1$

120, 90 ల క. సా. గు $= 2^3 \times 3^2 \times 5^1$

$= 8 \times 9 \times 5 = 360$

120, 90 **ల గ. సా. భా** $= 2^1 \times 3^1 \times 5^1 = 30$

ప్రధాన కారణాంక పద్ధతిన క.సా.గు గ.సా.భా

***ii)*** **17, 23** మరియు **29** లకు ప్రధాన కారణాంక పద్ధతిన క. సా. గు మరియు గ. సా భాకనుగొనండి

17, 23, 29 లు ప్రధాన సంఖ్యలు

17, 23, 29 ల క. సా. గు = ఆ సంఖ్యల లబ్ధం

$= 17 \times 23 \times 29$

$= 11339$

17, 23, 29 **ల గ. సా. భా = 1**

ఇచ్చిన సంఖ్యలు ప్రధాన సంఖ్యలు లేదా పరస్పర ప్రధాన సంఖ్యలు అయిన వాటి క, సా, గు ఆ సంఖ్యల లబ్ధం అగును వాటి గ. సా. భా **1** అగును

***i)*** **12, 15, 21** ల క.సా.గు మరియు గ.సా.భాను ప్రధాన కారణాంకాల లబ్ధ పద్ధతిన కనుగొనండి

$12 = 2 \times 2 \times 3 = 2^2 \times 3^1$

$15 = 3 \times 5 = 3^1 \times 5^1$

$21 = 3 \times 7 = 3^1 \times 7^1$

12, 15, 21 ల క. సా. గు $= 2^2 \times 3^1 \times 5^1 \times 7^1$

$= 4 \times 3 \times 5 \times 7 = 420$

12, 15, 21 **ల గ. సా. భా** $= 3^1 = 3$

satveeracademy.com

## Exercise 1.2

**$i)$ 140** ను ప్రధాన కారణాంకాల లబ్ధంగా రాయండి.

$140 = 2 \times 2 \times 5 \times 7$
$140 = 2^2 \times 5 \times 7$

| | |
|---|---|
| 2 | 140 |
| 2 | 70 |
| 5 | 35 |
| 7 | 7 |
| | 1 |

**$ii)$ 156** ను ప్రధాన కారణాంకాల లబ్ధంగా రాయండి

**$iii)$ 825** ను ప్రధాన కారణాంకాల లబ్ధంగా రాయండి.

$3825 = 5 \times 5 \times 7 \times 19$
$3825 = 5^2 \times 7 \times 19$

| | |
|---|---|
| 5 | 3825 |
| 5 | 765 |
| 7 | 133 |
| 19 | 19 |
| | 1 |

**$iv)$5005** ను ప్రధాన కారణాంకాల లబ్ధంగా రాయండి.

**5: $-(17 \times 11 \times 2) + (17 \times 11 \times 5)$** అనేది ఏ విధంగా సంయుక్త సంఖ్య అగునో వివరించండి

$(17 \times 11 \times 2) + (17 \times 11 \times 5) = 17 \times 11(2 + 5) = 17 \times 11 \times 7$
ఇది మూడు ప్రధాన సంఖ్యల లబ్ధం కావున ఇది సంయుక్త సంఖ్య అగును .

**$pro\ 6: -$** $6^{100}$ యొక్క ఫలిత ఒకట్ల స్థానంలో ఉండు అంకె కనుగొనుము

$6^1 = 6$
$6^2 = 36$
$6^3 = 216$
$6^4 = 1296$
............ ......................
$6^1, 6^2, 6^3, 6^4, ..$ ల ఒకట్ల స్థానంలో 6 వచ్చునది ,
కావున $6^{100}$ యొక్క ఒకట్ల స్థానంలో కూడా 6 వచ్చును

**$n$ సహజ సంఖ్య గా గల సంఖ్య $4^n$ తీసుకుండి. $n$ యొక్క ఏ విలువకైనా $4^n$ విలువ గల సంఖ్య సున్న అంకెతో అంతం అవుతుందో లేదా తెలుపండి**

https://youtu.be/lD8Eq6rlWK8

$n$ సహజ సంఖ్య గా గల సంఖ్య $4^n$ విలువ సున్న అంకెతో అంతం కావాలంటే అది 2 మరియు 5 చే నిశ్శేషంగా భాగించబడాలి.
అంటే $4^n$ సంఖ్య యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధంలో 2 మరియు 5 లు ఉండాలి
$4^n = (2 \times 2)^n = (2)^{2n}$
అందుచే $4^n$ యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధంలో 2 మాత్రమే ఉన్నది 5 లేనందున
$n$ ఏ సహజ సంఖ్య విలవకైనా $4^n$ అనే సంఖ్య సున్న తో అంతము కానేరదు.

**$n$ సహజ సంఖ్య గా గల సంఖ్య $6^n$ తీసుకుండి. $n$ యొక్క ఏ విలువకైనా $6^n$ విలువ గల సంఖ్య సున్న అంకెతో అంతం అవుతుందో లేదా తెలుపండి**

$n$ సహజ సంఖ్య గా గల సంఖ్య $6^n$ విలువ సున్న అంకెతో అంతం కావాలంటే అది 2 మరియు 5 చే నిశ్శేషంగా భాగించబడాలి.
అంటే $6^n$ సంఖ్య యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధంలో 2 మరియు 5 లు ఉండాలి
$6^n = (2 \times 3)^n$
అందుచే $6^n$ యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధంలో 2 మాత్రమే ఉన్నది 5 లేనందున
$n$ ఏ సహజ సంఖ్య విలవకైనా $6^n$ అనే సంఖ్య సున్న తో అంతము కానేరదు.

**$HW$: $n$ సహజ సంఖ్య గా గల సంఖ్య $15^n$ తీసుకుండి. $n$ యొక్క ఏ విలువకైనా $15^n$ విలువ గల సంఖ్య సున్న అంకెతో అంతం అవుతుందో లేదా తెలుపండి** — *HW*



scan QR code with Google lens app / click blue color link open video / subscribe my channel

$m, n$ లు పూర్ణసంఖ్యలయి అకరణీయ సంఖ్య $\frac{p}{q}, (q \neq 0)$ అయి కనిష్ఠరూపంలో ఉన్నప్పుడు హారం $q$ యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధం $2^m 5^n$ రూపంలో ఉంటే ఆ అకరణీయ సంఖ్య అంతమయ్యే దశాంశం $2^m 5^n$ రూపంలో లేకుంటే అది అంతంకాని ఆవర్తనమయ్యే దశాంశం.

**అంతముగల దశాంశలను అకరణీయ సంఖ్యలుగా ( భిన్నాముగా) మార్చడం:**

https://youtu.be/FVdJFPBSkbw **https://youtu.be/97c32TcHziQ**

**అకరణీయ సంఖ్యలను భాగహారం చేయకుండానే దశాంశ సంఖ్యలుగా మార్చడం**

i. $\frac{3}{8} = \frac{3}{2\times2\times2} = \frac{3\times5\times5\times5}{2\times2\times2\times5\times5\times5} = \frac{375}{1000} = 0.375$

ii. $\frac{7}{80} = \frac{7}{2\times2\times2\times2\times5} = \frac{7\times5\times5\times5}{2\times2\times2\times2\times5\times5\times5\times5} = \frac{875}{10000} = 0.0875$

iii. $\frac{229}{400} = \frac{229}{2\times2\times2\times2\times5\times5} = \frac{229}{2\times2\times2\times2\times5\times5} \times \frac{5\times5}{5\times5} = \frac{5725}{10000} = 0.5725$

iv. $4\frac{1}{5} = \frac{21}{5} = \frac{21}{5} \times \frac{2}{2} = \frac{42}{10} = 4.2$

$\frac{2}{11}$ హారంలో 2 మరియు 5 కాకుండా వేరే కారణాంకం 11 ఉన్నందున ఇది అంతం కాని ఆవర్తన దశాంశం
$\frac{2}{11} = 0.1818181818\ldots. = 0.\overline{18}$

**భాగహార ప్రక్రియ లేకుండానే క్రింది అకరణీయ సంఖ్యలలో వేటిని అంతమయ్యే దశాంశాలుగా రాయగలమో? వేటిని అంతం కాని ఆవర్తన దశాంశాలుగా రాయగలమో తెలుపండి**

**https://youtu.be/FVdJFPBSkbw**

### Example 5:-

i. $\frac{25}{32} = \frac{25}{2\times2\times2\times2\times2} = \frac{25}{2^5}$
హారంలో 2 తప్ప వేరే కారణాంకం లేనందున ఇది అంతమయ్యే దశాంశం

ii. $\frac{100}{81} = \frac{100}{3\times3\times3\times3} = \frac{100}{3^4}$
హారంలో 2 మరియు 5 కాకుండా వేరే కారణాంకం 3 ఉన్నందున ఇది అంతం కాని ఆవర్తన దశాంశం

iii. $\frac{41}{75} = \frac{41}{3\times5\times5} = \frac{41}{3\times5^2}$
హారంలో 2 మరియు 5 కాకుండా వేరే కారణాంకం 3 ఉన్నందున ఇది అంతం కాని ఆవర్తన దశాంశం.

iv. $\frac{13}{3125} = \frac{13}{5\times5\times5\times5\times5}$ హారంలో 5 తప్ప వేరే కారణాంకం లేనందున ఇది అంతమయ్యే దశాంశం

v. $\frac{11}{12} = \frac{11}{2\times2\times3}$
హారంలో 2 మరియు 5 కాకుండా వేరే కారణాంకం 3 ఉన్నందున ఇది అంతం కాని ఆవర్తన దశాంశం

vi. $\frac{23}{2^3 5^2} = \frac{23}{2^3 5^2}$
హారంలో 2 మరియు 5 తప్ప వేరే కారణాంకాలు లేనందున ఇది అంతమయ్యే దశాంశం

$HW\ \frac{64}{455}, \frac{29}{343}; \frac{16}{125}, \frac{143}{110}, \frac{7218}{3^2 5^2}$

## $\sqrt{2}$ కరణీయ సంఖ్య అని చూపండి

https://youtu.be/2sCAdcHA8sM

$\sqrt{2}$ కరణీయ సంఖ్య కాదు అనుకుందాం.

అయిన $\sqrt{2}$ అకరణీయ సంఖ్య అగును.

అంటే $\sqrt{2} = \frac{a}{b}$ ( $a, b$ లుపరస్పర ప్రధానాంకాలు , $b \neq 0$)

దీని నుండి $b\sqrt{2} = a$

ఇరువైపులా వర్గం చేయగా

$(b\sqrt{2})^2 = a^2$

$b^2(2) = a^2$

$b^2 = \frac{a^2}{2}$ ........................(1)

$a^2$ ను ప్రధానసంఖ్య 2 భాగించినందున $a$ ను కూడా 2 భాగిస్తుంది.

$\frac{a}{2} = c$, ($c$ ఒక పూర్ణసంఖ్య)

$a = 2c$

$a = 2c$ ను సమీ(1) లో రాయగా

$b^2 = \frac{(2c)^2}{2}$

$b^2 = \frac{4c^2}{2}$

$b^2 = 2c^2$

$c^2 = \frac{b^2}{2}$

$b^2$ ను 2 భాగించినందున $b$ ను కూడా 2 భాగిస్తుంది

అందువలన $a$ మరియు $b$ లకు రెండింటికి 2 ఉమ్మడి కారణాంకం అయినది.

$a, b$ లు పరస్పర ప్రధానాంకాలు మరియు 1 తప్ప వీటికి ఎటువంటి ఉమ్మడి కారణాంకాలు లేనందున మనం ప్రతిపాదించిన $\sqrt{2}$ అనేది అకరణీయం అనే భావన విరుద్ధతకు దారితీస్తుంది.

అందువలన $\sqrt{2}$ కరణీయ సంఖ్య అగును.

## $\sqrt{5}$ కరణీయ సంఖ్య అని చూపండి

https://youtu.be/48m0_JuvLsY





**$6 + \sqrt{2}$ నిజక కరణీయ సంఖ్య అని నిరూపించండి.**

$6 + \sqrt{2}$ ఒక అకరణీయ సంఖ్య అనుకుందాం

అంటే $6 + \sqrt{2} = \frac{a}{b}$ ( $a, b$ లుపరస్పర ప్రధానాంకాలు మరియు $b \neq 0$)

$\sqrt{2} = \frac{a}{b} - 6$

$\sqrt{2} = \frac{a - 6b}{b}$

$a, b$లు పూర్ణసంఖ్యలు కావున $\frac{a-6b}{b}$ అకరణీయ సంఖ్య అవుతుంది.

కావున $\sqrt{2}$ కూడా అకరణీయ సంఖ్యనే అగును. ఇది అసత్యం.

ఎందుకంటే $\sqrt{2}$ అనేది ఒక కరణీయ సంఖ్య అనే సత్యానికి విరుద్ధభావన అందుచే

ఇది ఒక విరోధాబాసం కావున $6 + \sqrt{2}$ అనేది ఒక కరణీయ సంఖ్య అగును

**ఉదాహరణ 9 $3\sqrt{2}$ నిజక కరణీయ సంఖ్య అని నిరూపించండి.**

$3\sqrt{2}$ ఒక అకరణీయ సంఖ్య అనుకుందాం

అంటే $3\sqrt{2} = \frac{a}{b}$ ( $a, b$ లుపరస్పర ప్రధానాంకాలు మరియు $b \neq 0$)

$\sqrt{2} = \frac{a}{3b}$

$a, b$లు పూర్ణసంఖ్యలు కావున $\frac{a}{3b}$ అనేది అకరణీయ సంఖ్య అవుతుంది.

కావున $\sqrt{2}$ కూడా అకరణీయ సంఖ్యనే అగును. ఇది అసత్యం.

ఎందుకంటే $\sqrt{2}$ అనేది ఒక కరణీయ సంఖ్య అనే సత్యానికి విరుద్ధభావన అందుచే ఇది ఒక విరోధాబాసం

కావున $3\sqrt{2}$ అనేది ఒక కరణీయ సంఖ్య అగును.

**$3 + 2\sqrt{5}$ ని ఒక కరణీయ సంఖ్య అని నిరూపించండి.**

https://youtu.be/Ni8k8j1gjkk

$3 + 2\sqrt{5}$ ఒక అకరణీయ సంఖ్య అనుకుందాం.

అంటే $3 + 2\sqrt{5} = \frac{a}{b}$ ( $a, b$ లుపరస్పర ప్రధానాంకాలు మరియు $b \neq 0$)

$2\sqrt{5} = \frac{a}{b} - 3$

$2\sqrt{5} = \frac{a - 3b}{b}$

$\sqrt{5} = \frac{a - 3b}{2b}$

$a, b$లు పూర్ణసంఖ్యలు కావున $\frac{a-3b}{2b}$ అకరణీయ సంఖ్య అవుతుంది.

కావున $\sqrt{5}$ కూడా అకరణీయ సంఖ్యనే అగును. ఇది అసత్యం.

ఎందుకంటే $\sqrt{5}$ అనేది ఒక కరణీయ సంఖ్య అనే సత్యానికి విరుద్ధభావన అందుచే ఇది ఒక విరోధాబాసం.

కావున $3 + 2\sqrt{5}$ అనేది ఒక కరణీయ సంఖ్య.అగును.

satveeracademy.com

**ఉదాహరణ 10 $\sqrt{2}+\sqrt{3}$ నిజక కరణీయ సంఖ్య అని నిరూపించండి.**

https://youtu.be/1ckBLFoiBsY

$\sqrt{2}+\sqrt{3}$ ఒక అకరణీయ సంఖ్య అనుకుందాం

అంటే $\sqrt{2}+\sqrt{3} = \frac{a}{b}$ ( $a, b$ ఉపరస్పర ప్రధానాంకాలు మరియు $b \neq 0$)

$\sqrt{2} = \frac{a}{b} - \sqrt{3}$

ఇరువైపులా వర్గం చేయగా

$(\sqrt{2})^2 = \left(\frac{a}{b} - \sqrt{3}\right)^2$

$2 = \frac{a^2}{b^2} + 3 - 2\frac{a}{b}\sqrt{3}$

$2\frac{a}{b}\sqrt{3} = \frac{a^2}{b^2} + 3 - 2$

$= \frac{a^2}{b^2} + 1$

$2\frac{a}{b}\sqrt{3} = \frac{a^2+b^2}{b^2}$

$\sqrt{3} = \frac{a^2+b^2}{b^2} \times \frac{b}{2a}$

$\sqrt{3} = \frac{a^2+b^2}{2ab}$

$a, b$లు పూర్ణసంఖ్యలు కావున $\frac{a^2+b^2}{2ab}$ అనేది అకరణీయ సంఖ్య అవుతుంది.

కావున $\sqrt{3}$ కూడా అకరణీయ సంఖ్యనే అగును. ఇది అసత్యం.

ఎందుకంటే $\sqrt{3}$ అనేది ఒక కరణీయ సంఖ్య అనే సత్యానికి విరుద్ధభావన

అందుచే ఇది ఒక విరోధాబాసం

కావున $\sqrt{2}+\sqrt{3}$ అనేది ఒక కరణీయ సంఖ్య అగును.

$\sqrt{2}+\sqrt{3}$

**$p, q$ లు ప్రధానాంకాలు అయితే $\sqrt{p}+\sqrt{q}$ ఒక కరణీయ సంఖ్య అని నిరూపించండి.**

IIT – 2025
IIT Foundation Basic Concepts – 2023
English medium తెలుగు మీడియం
Mathematics ( గణితం )
Class: 6 – 10
Follow below my website, youtube channel, my blog
My Website: Satveeracademy.com
My youtube Channel : Naiki Raju e learning Academy
My Blog : Rajumaths.blogspot.com



scan QR code with Google lens app / click blue color link open video / subscribe my channel

# సంవర్గమానాలు

## సంవర్గమానాల పరిచయం

సంవర్గమానాల పరిచయం

| | |
|---|---|
| $\log_a N = x$ అయిన ఘాతాంకరూపం $a^x = N$<br>( $a > 0,\ a \neq 1, N > 0$ మరియు $a, N \in R^+, m, n \in Z$)<br>$\log_a 1 = 0$ $\log_a a = 1$<br>$\log_a xy = \log_a x + \log_a y$<br>$\log_a xyz = \log_a x + \log_a y + \log_a z$ | $\log_a \frac{x}{y} = \log_a x - \log_a y$<br>$\log_a x^n = n \log_a x$<br>$\log_{a^n} x^m = \frac{m}{n} \log_a x$<br>$\log_b a = \frac{\log a}{\log b} = \frac{1}{\log_a b}$ |

$5^3 = 125$ కు సంవర్గ్గామానం రూపం $\log_5 125 = 3$

$4^3 = 64$ కు సంవర్గ్గామానం రూపం $\log_4 64 = 3$

$(0.1)^3 = 0.001$ కు సంవర్గ్గామానం రూపం $\log_{0.1} 0.001 = 3$

**$\log_2 32 = 5$ అయిన ఘాతాంక రూపం లోకి మార్చండి.**

$\log_2 32 = 5$ అయితే ఘాతాంకరూపం $2^5 = 32$

**$\log_5 625 = 4$ అయిన ఘాతాంక రూపం లోకి మార్చండి.**

$\log_5 625 = 4$ అయితే ఘాతాంకరూపం $5^4 = 625$

| కింది వాటి విలువలు కనుక్కోండి. $\log_x \sqrt{x}$ | $\log_{10} 0.01$ |
|---|---|
| https://youtu.be/rjOv895Uia8 | Click here |
| $\log_x \sqrt{x} = a$<br>$x^a = \sqrt{x}$<br>$x^a = x^{\frac{1}{2}}$<br>సమాన పదాలలో భూములు సమానం కావున ఘాతాంకాలు సమానం<br>$a = \frac{1}{2}$ | $\log_{10} 0.01 = x$ అనుకుందాం<br>$10^x = 0.01$<br>$10^x = \frac{1}{100}$<br>$10^x = \frac{1}{10^2}$<br>$10^x = 10^{-2}$<br>$x = -2$ |
| **$\log_7 \frac{1}{343} = -a$ ఘాతాంక రూపంల రాసి $a$ విలువ కనుక్కోండి** | |
| $\log_7 \frac{1}{343} = -a$ కు ఘాతాంక రూపం<br>$7^{-a} = \frac{1}{343}$<br>$7^{-a} = \frac{1}{7^3}$ | $7^{-a} = 7^{-3}$<br>$-a = -3$<br>$\therefore a = 3$ |

3 సంవర్గమానం విలువ
IIT – 2025
IIT Foundation Basic Concepts – 2023
English medium తెలుగు మీడియం
Mathematics ( గణితం )
Class: 6 – 10
My Website: Satveeracademy.com
My youtube Channel : Naiki Raju e learning Academy
My Blog : Rajumaths.blogspot.com

| | | |
|---|---|---|
| $\log_2 32 = x$ ఘాతాంక రూపంల రాసి $x$ విలువ కనుక్కొండి **click here** | https://youtu.be/rjOv895Uia8 **https://youtu.be/v18IG8-c2Ao** | |
| *sol:* $\log_2 32 = x$ కు ఘాతాంక రూపం<br>$2^x = 32$<br>$2^x = 2^5$<br>సమాన పదాలలో భూములు సమానం కావున ఘాతాంకాలు సమానం<br>$x = 5$ | $\log_2 32$<br>$= \log_2 2^5$<br>$= 5\log_2 2$<br>$= 5 \times 1$<br>$= 5$ | 3 సంవర్గమానం విలువ |
| $\log_5 625 = y$ ఘాతాంక రూపంల రాసి $y$ విలువ కనుక్కొండి | *HW* | |
| $\log_{10} 0.001$ విలువ కనుక్కొండి | https://youtu.be/rjOv895Uia8 | |
| $\log_{10} 0.001 =$ | | |
| $\log_{\frac{2}{3}} \frac{8}{27}$ విలువ కనుక్కొండి | | |

| | |
|---|---|
| i. $\log_c \sqrt{c} = \log_c c^{\frac{1}{2}} = \frac{1}{2}\log_c c = \frac{1}{2} \times 1 = \frac{1}{2}$ | |

ఉదాహరణ 11. $\log\frac{343}{125}$ ను విస్తరించండి. **Click here**

https://youtu.be/KExeMwDx7lE

సాధన . $\log\frac{343}{125}$

$\log\frac{x}{y} = \log x - \log y$ కావున

$\log\frac{343}{125} = \log 343 - \log 125$

$= \log 7^3 - \log 5^3$

$= 3\log 7 - 3\log 5 \quad (\because \log_a x^n = n\log_a x)$

$= 3(\log 7 - \log 5)$

**$2\log 3 + 3\log 5 - 5\log 2$ ను ఒకే సంవర్గమానంగా రాయండి**

https://youtu.be/KExeMwDx7lE **Click here**

https://youtu.be/Dc8IzSBfx5A

సంవర్గమానాల విస్తరణ , ఒకే సంవర్గమానం

*sol:* – $2\log 3 + 3\log 5 - 5\log 2$

$= \log 3^2 + \log 5^3 - \log 2^5 \quad (\because \log_a x^n = n\log_a x)$

$= \log 9 + \log 125 - \log 32$

$= \log(9 \times 125) - \log 32 \quad (\because \log_a xy = \log_a x + \log_a y)$

$= \log 1125 - \log 32$

$= \log\frac{1125}{32} \quad (\because \log_a \frac{x}{y} = \log_a x - \log_a y)$

**$2\log 5 + \frac{1}{2}\log 9 - \log 3 = \log x$ అయితే $x$ విలువను కనుక్కోండి.**

**https://youtu.be/Dc8IzSBfx5A**

$\log x = 2\log 5 + \frac{1}{2}\log 9 - \log 3$

$\log x = \log 5^2 + \log 9^{\frac{1}{2}} - \log 3$

$\log x = \log 25 + \log\sqrt{9} - \log 3$

$\log x = \log 25 + \log 3 - \log 3$

$\log x = \log 25$

$\therefore x = 25$



satveeracademy.com



## అభ్యాసం 1.5

| | |
|---|---|
| 2. ఒకే సంవర్గమానంగా రాయండి | |
| ii) $\log_2 16 - \log_2 2$<br>$\log_2 16 - \log_2 2 = \log_2\left(\frac{16}{2}\right)$<br>$= \log_2 8$<br>$= \log_2 2^3$<br>$= 3\log_2 2$<br>$= 3 \times 1 = 3$ | iv) $2\log 3 - 3\log 2 = \log 3^2 - \log 2^3$<br>i) $\log 2 + \log 5$<br>v) $\log 10 + 2\log 3 - \log 2$ |
| కింది వాటిని విస్తరించండి<br>$\log 1000 = \log 10^3$<br>$= 3\log 10 \quad (\because \log_a x^n = n\log_a x)$<br>$= 3(1) = 3 \quad (\because \log_{10} 10 = 1)$<br>$\log\left(\frac{128}{625}\right) = \log 128 - \log 625$<br>$= \log 2^7 - \log 5^4$<br>$= 7\log 2 - 4\log 5$ | $\log x^2y^3z^4$ విస్తరించండి<br>$\log\frac{p^2q^3}{r}$ విస్తరించండి |

**ఉదా 13 : $3^x = 5^{x-2}$ సమీకరణాన్ని సాధించండి**

$3^x = 5^{x-2}$

ఇరువైపులా సంవర్గమానం తీసుకొనగా

$\log 3^x = \log 5^{x-2}$

$x\log 3 = (x-2)\log 5 \quad (\because \log_a x^n = n\log_a x)$

$x\log 3 = x\log 5 - 2\log 5$

$x\log 5 - 2\log 5 = x\log 3$

$x\log 5 - x\log 3 = 2\log 5$

$x(\log 5 - \log 3) = 2\log 5$

$x = \frac{2\log_{10} 5}{\log_{10} 5 - \log_{10} 3}$

3^x

**$2^{x+1} = 3^{1-x}$ అయిన $x$ విలువ కనుక్కొండి.**

**$\log(x^2 + y^2) = \log 2 + \log x + \log y$ అయిన $x = y$ అని చూపండి**

Sol : $\log(x^2 + y^2) = \log 2 + \log x + \log y$ ,

$\log(x^2 + y^2) = \log 2xy$

$x^2 + y^2 = 2xy$

$x^2 + y^2 - 2xy = 0$

$(x - y)^2 = 0$

$x - y = 0$

$x = y$



satveeracademy.com

$\log\left(\frac{x+y}{3}\right) = \frac{1}{2}(\log x + \log y)$ అయిన $\frac{x}{y} + \frac{y}{x}$ విలువ కనుగొనుము

https://youtu.be/lS31r-kWk4k **Click here**

$\log\left(\frac{x+y}{3}\right) = \frac{1}{2}(\log x + \log y)$

$2\log\left(\frac{x+y}{3}\right) = (\log xy)$

$\log\left(\frac{x+y}{3}\right)^2 = \log(xy)$

$\left(\frac{x+y}{3}\right)^2 = xy$

$\frac{x^2+y^2+2xy}{9} = xy$

$x^2+y^2+2xy = 9xy$

$x^2+y^2 = 9xy - 2xy$

$x^2+y^2 = 7xy$

$\frac{x^2+y^2}{xy} = 7$

$\frac{x^2}{xy} + \frac{y^2}{xy} = 7$

$\frac{x}{y} + \frac{y}{x} = 7$

$\therefore \frac{x}{y} + \frac{y}{x} = 7$

log(x+y)/3=1/2(log x + log y)

$x^2+y^2 = 25xy$ అయిన $2\log(x+y) = 3\log 3 + \log x + \log y$ అని చూపండి

https://youtu.be/rNOLZwQgtjU **Click here**

https://youtu.be/06j2N1cY1Kc

సాధన $x^2+y^2 = 25xy$

ఇరువైపులా $2xy$ కలుపగా

$x^2+y^2+2xy = 25xy + 2xy$

$(x+y)^2 = 27xy$

ఇరువైపులా సంవర్గమానం తీసుకొనగా

$\log(x+y)^2 = \log 27xy$

$2\log(x+y) = \log 27 + \log x + \log y$ $\quad (\because \log_a x^n = n\log_a x)$

$2\log(x+y) = \log 3^3 + \log x + \log y$

$2\log(x+y) = 3\log 3 + \log x + \log y$ $\quad (\because \log x^m = m\log x)$

x^2+y^2=25xy

$\log\frac{162}{343} + 2\log\frac{7}{9} - \log\frac{1}{7} = \log 2$ అని చూపండి

LHS : $\log\frac{162}{343} + 2\log\frac{7}{9} - \log\frac{1}{7}$

$= \log 162 - \log 343 + 2\log 7 - 2\log 9 - \log 1 + \log 7$

$= \log(2\times 3^4) - \log 7^3 + 2\log 7 - 2\log 3^2 - 0 + \log 7$

$= \log 2 + 4\log 3 - 3\log 7 + 3\log 7 - 4\log 3$

$= \log 2$

RHS

*LHS = RHS* అని నిరూపించబడినది



satveeracademy.com



$(2.3)^x = (0.23)^y = 1000$ అయిన $\frac{1}{x} - \frac{1}{y}$ విలువ కనుగొనుము

https://youtu.be/Z2mJuTVj2RU **Click here**

https://youtu.be/U_IrLC9uICM

**Sol:-** Given $(2.3)^x = (0.23)^y = 1000$

$(2.3)^x = 1000$

సంవర్గమాన రూపంలో రాయగా

$\log_{2.3} 1000 = x$

$\log_{1000} 2.3 = \frac{1}{x}$ ... (1)

$(0.23)^y = 1000$

సంవర్గమాన రూపంలో రాయగా

$\log_{0.23} 1000 = y$

$\log_{10000} 0.23 = \frac{1}{y}$ ... ... (2)

సమీ (1), (2)ల నుండి $\frac{1}{x} - \frac{1}{y} = \log_{1000} 2.3 - \log_{1000} 0.23$

$= \log_{1000}\left(\frac{2.3}{0.23}\right)$

$= \log_{1000}\left(\frac{230}{23}\right)$

$= \log_{1000} 10$

$= \log_{10^3} 10$

$= \frac{1}{3}\log_{10} 10$

$= \frac{1}{3} \times 1 = \frac{1}{3}$

(2.3)^x= (0.23)^y=1000

$x^2+y^2 = 27xy$ అయిన $\log\left(\frac{x-y}{5}\right) = \frac{1}{2}(\log x + \log y)$ అని చూపండి

**Sol :** $x^2+y^2 = 27xy$

ఇరువైపులా $2xy$ ను తీసివేయగా

$x^2+y^2-2xy = 27xy - 2xy$

$(x-y)^2 = 25xy$

$\frac{(x-y)^2}{25} = xy$

$\left(\frac{x-y}{5}\right)^2 = xy$

ఇరువైపులా సంవర్గమానం తీసుకొనగా

$\log\left(\frac{x-y}{5}\right)^2 = \log xy$

$2\log\left(\frac{x-y}{5}\right) = \log x + \log y$ $(\because \log_a x^n = n\log_a x)$

$\log\left(\frac{x-y}{5}\right) = \frac{1}{2}(\log x + \log y)$



satveeracademy.com

# 2. సమితులు

| వెన్ చిత్రాలు | | |
|---|---|---|
| $A \cup B$ | $A \cap B$ | $A - B$ |
|  |  |  |
| $B - A$ | $B \subset A$ | $A, B$ లు వియుక్త సమితులు |
|  |  |  |

## ఈ క్రింది సమితులను రోస్టర్ (జాబితా రూపం ) రూపంలో రాయండి

Click blue colour link for video lesson

https://youtu.be/0e0rHSxFW04 https://youtu.be/NMGc1gFi1LU

1. G అనేది 20 కు రాయగల కారణాంకాలన్నింటి కలిగిన సమితి.

సాధన :- 20 గల కారణాంకాలు $1, 2, 4, 5, 10, 20$

$G = \{1, 2, 4, 5, 10, 20\}$

2. **F అనేది 17 మరియు 61 మధ్య గల 4 యొక్క గుణిజాలు మరియు 7 చే భాగించబడే ము**

**సాధన :** 17 మరియు 61 మధ్యగల 4 యొక్క గుణిజాలు

20,24,28,32,36,40,44,48,52,56,60

ఇందులో 7 చే భాగించబడే సంఖ్యలు 28, 56

F = {28, 56}

3. **E = {x: x అనేది రెండు అంకెల సహజ సంఖ్య మరియు రెండంకెల మొత్తం 9 }**

సాధన: E = { 18,27,36,45,54,63,75,81,90}

4. **F = {x: x అనేది 50 ను భాగించగల ప్రధాన సంఖ్య }**

**సాధన :** 50 ను భాగించే సంఖ్యలు (కారణంకాలు) = 1, 2 5, 10, 25, 50

ఇందులో ప్రధాన కారణకాలు 2, 5

F = {2, 5}

సమితులు రోస్టర్, లాక్షణిక రూపం

Click blue colour link for video lesson

**https://youtu.be/NMGc1gFi1LU**



satveeracademy.com



## ఈ క్రింది సమితులను సమితి నిర్మాణ రూపంలో రాయండి

5. $V = \{a, e, i, o, u\}$

**సాధన :** $V = \{x|\ x$ అనేది ఆంగ్ల వర్ణమాలలోని అచ్చుల సమితి $\}$

6. $\{-3, -2, -1, 0, 1, 2, 3, 4\}$ సమితి నిర్మాణ రూపం లేదా సమితి లాక్షణిక రూపంలో రాయ

సాధన: $H = \{x : x$ అనేది పూర్ణ సంఖ్య మరియు $-3 \le x \le 4\}$

7. $\{1, \frac{1}{2}, \frac{1}{3}, \frac{1}{4}, \frac{1}{5}, \frac{1}{6}\}$ సమితి నిర్మాణ రూపం లేదా సమితి లాక్షణిక రూపంలో రాయండి.

సాధన: $F = \{1, \frac{1}{2}, \frac{1}{3}, \frac{1}{4}, \frac{1}{5}, \frac{1}{6}\}$

$F = \{x: x = \frac{1}{n}$ , n సహజ సంఖ్య , $n \le 6\}$

8. $\{2, 5, 10, 17, 26\}$ సమితి నిర్మాణ రూపం లేదా సమితి లాక్షణిక రూపంలో రాయండి.

$A = \{2, 5, 10, 17, 26\}$

$A = \{1^2+1, 2^2+1, 3^2+1, 4^2+1, 5^2+1\}$

$A = \{x: x = n^2+1$ , n సహజ సంఖ్య , $n \le 5\}$

Click blue colour link for video lesson

https://youtu.be/2D1OWh3puJo

సమితులు రోస్టర్, లాక్షణిక రూపం

A = {1,2,3,6} సమితిని సమితి లాక్షణిక రూపంలో రాయండి

**సాధన :** A {x : x అనేది 6 యొక్క కారణాంకాలన్నింటి కలిగిన సమితి }

A {x : x అనేది ఒక సహజ సంఖ్య మరియు 6 ను భాగిస్తుంది }

9. {3, 6, 9, 12} సమితిని సమితి లాక్షణిక రూపంలో రాయండి

$E = \{x: x = 3n$ , n సహజ సంఖ్య , $n \le 4\}$

$E = \{x: x$ అనేది 13 కంటే తక్కువైన 3 యొక్క గుణిజం $\}$

10. {2, 4, 8, 16, 32, 64, 128} సమితి లాక్షణిక రూపంలో రాయండి

సాధన: $A = \{2, 4, 8, 16, 32, 64, 128\}$

$= \{2^1, 2^2, 2^3, 2^4, 2^5, 2^6, 2^7\}$

$A = \{x: x = 2^n$ , n సహజ సంఖ్య , $n \le 7\}$

Click blue colour link for video lesson

**https://youtu.be/ztx-zrcJ63I**

**https://youtu.be/2D1OWh3puJo**

సమితులు రకాలు https://youtu.be/K_7awwbSPBI

https://youtu.be/ss3aT3XlmLo

సమితులు రకాలు

ఈ క్రింది సమితులను రోస్టర్ (జాబితా రూపం ) రూపంలో రాయండి

H = {x: x అనేది MATHEMATICS అనే పదం లోని అక్షరం }

P = { x : x అనేది 3.5 మరియు 6.7 మధ్యగాల పూర్ణంకాల సమితి }

B = { x : x అనేది ఒక పూర్ణ సంఖ్య మరియు $x^2 = 4$ }

P అనేది 20 కంటే తక్కువైన ప్రధాన సంఖ్యల సమితి

{1, 8, 27, 64, 125} సమితి లాక్షణిక రూపంలో రాయండి

{1, 3, 9, 27, 81} సమితి లాక్షణిక రూపంలో రాయండి

{5, 25, 125, 625} సమితి నిర్మాణ రూపం లేదా సమితి లాక్షణిక రూపంలో రాయండి

{1, 4, 9, 16, 25, ... 100} సమితి లాక్షణిక రూపంలో రాయండి

ఉప సమితి: – https://youtu.be/aOfOeFiRU3I
https://youtu.be/6KVj96xpayw

*click blue color link*

ఉప సమితి: – $A$ సమితిలో ఉన్న ప్రతి మూలకము $B$ సమితిలో ఉంటే సమితి $A$ ని సమితి B యొక్క ఉప సమితి అంటారు. $A \subset B$ అని సూచిస్తాం

- $B$ సమితిని $A$ సమితి యొక్క ఘాత సమితి అంటారు . $B \supset A$ అని సూచిస్తాం

ఒక సమితి లోని మూలకాల సంఖ్య n అయిన మితి కి గల ఉప సమితిల సంఖ్య = $2^n$

- ప్రతి సమితి కి శూన్య సమితి ఉప సమితి
- ప్రతి సమితి కి అదే సమితి ఉప సమితి
- శూన్య సమితి లోని మూలకాల సంఖ్య = 0

ఉప సమితులు

$B = \{0, 4\}$ అయిన సమితి B యొక్క ఉపసమితులు అన్ని రాయండి

సాధన : $B = \{0, 4\}$

$n(B) = 2$

B సమితి కి గల ఉప సమితిల సంఖ్య = $2^n = 2^2 = 4$

∴ B సమితి కి గల ఉప సమితిలు

∅, {0}, {4}, {0, 4}

$A = \{2, 3, 6\}$ అయిన సమితి $A$ యొక్క ఉపసమితులు అన్ని రాయండి

సాధన : $A = \{2, 3, 6\}$ n(A) = 3

A సమితి కి గల ఉప సమితిల సంఖ్య = $2^n = 2^3 = 8$

∴ A సమితి కి గల ఉప సమితిలు

∅, {2}, {3}, {6}, {2, 3}, {3, 6}, {6, 9}, {2, 3 6}

$A = \{0, 8\}$ అయిన సమితి $A$ యొక్క ఉపసమితులు అన్ని రాయండి

$A = \{a\}$ అయిన సమితి $A$ యొక్క ఉపసమితులు అన్ని రాయండి

$A = \{a, b, c, d\}$ అయిన సమితి $A$ యొక్క ఉపసమితులు అన్ని రాయండి

satveeracademy.com





1. $A = \{2, 5, 6, 8\}$, $B = \{5, 7, , 9, 1\}$ అయిన $A \cup B$ కనుక్కోండి

సాధన: $A = \{2, 5, 6, 8\}$, $B = \{5, 7, , 9, 1\}$

AUB = {2, 5, 6, 8}U{5, 7, , 9, 1} = {1, 2, 5, 6, 7, 8, 9}

సమితులు సమ్మేళనం

$A = \{a, e, i, o, u\}$, $B = \{a, i, u\}$ అయిన $A \cup B = A$ అని చూపండి

సాధన: $A = \{a, e, i, o, u\}$, $B = \{a, i, u\}$

$$A \cup B = \{a, e, i, o, u\} \cup \{a, i, u\}$$
$$A \cup B = \{a, e, i, o, u\} = A$$
$$A \cup B = A$$

*click this link watch solution this questions*

https://youtu.be/o7I245AUT5E

A = {1,2,3,4}, B = {2, 4 6 , 8} అయిన A ∪ B ను వెన్ చిత్రలాను ఉపయోగించి కనుక్కోండి

సాధన: A = {1,2,3,4}, B = {2, 4 6 , 8}

$A \cup B$ = {1,2,3,4, 6, 8}




$A = \{5, 6, 7, 8\}$, $B = \{7, 8, 9, 10\}$ అయిన $A \cup B$, $A \cap B$ కనుకోనండి

సాధన: $A = \{5,6,7,8\}$ $B = \{7, 8, 9, 10\}$

AUB = { 5,6,7,8} ∪ {7,8,9,10, }

∴ A ∪ B = {5,6,7,8,9,10}

A ∩ B = { 5,6,7,8} ∩ {7,8,9,10, }

∴ A ∩ B = {7,8}

$A = \{1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10\}$, $B = \{2, 3, 5, 7\}$ అయిన $A \cap B = B$ అని చూపండి

సాధన : $A = \{1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10\}$, $B = \{2, 3, 5, 7\}$

$$A \cap B = \{1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10\} \cap \{2, 3, 5, 7\}$$
$$A \cap B = \{2, 3, 5, 7\}$$
$$A \cap B = B$$

$A = \{a, e, i, o, u\}$, $B = \{a, i, u\}$ అయిన $A \cap B = B$ అని చూపండి

$A = \{1, 3, 5, 6, 7, 8\}$, $B = \{2, 3, 4, 7, 8, 9, \}$ అయిన

$A \cup B$, $A \cap B$ లను వెన్ చిత్రాల ద్వారా కనుగోనుము

సాధన : $A = \{1, 3, 5, 6, 7, 8\}$, $B = \{2, 3, 4, 7, 8, 9\}$




వెన్ చిత్రాల నుండి $A \cup B = \{1, 2, 3, 4, 5, 6, 7, 8, 9\}$

$A \cap B = \{3, 7, 8\}$

satveeracademy.com

2. $A = \{x: x$ అనేది రెండంకెల సహజ సంఖ్య మరియు $< 20\}$

$B = \{x: x$ అనేది $20$ కంటే తక్కువైన ప్రధానాంకాల సమితి $\}$ $A \cup B$, $A \cap B$

సాధన : $A = \{x: x$ అనేది రెండంకెల సహజ సంఖ్య మరియు $< 20\}$

$A = \{10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19\}$

$B = \{x: x$ అనేది $20$ కంటే తక్కువైన ప్రధానాంకాల సమితి $\}$

$B = \{2, 3, 5, 7, 11, 13, 17, 19\}$

$A \cup B = \{10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19\} \cup \{2, 3, 5, 7, 11, 13, 17, 19\}$

